మా కలం.. మీ గళం..
RNI : APTEL/ 2017/74310
# మనగళం
దిన పత్రిక

## జిల్లాల పునర్విభజనపై కీలక చర్చలు



2 లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 136 గురువారం 06 - 11 - 2025 పేజీలు: 8 వెల: 4

# నగరూరు వారింట కళ్యాణ శోభ










(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : నగరూరు వారింట కళ్యాణ శోభ వెల్లి విరిసింది. బుధవారం కర్నూలు నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న వారి నివాసంలో తులసీ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శోభాయమానంగా అలంకరించిన దేవతా మూర్తులకు, ఉసిరి,తులసి మొక్కలకు వారింట ప్రత్యేక పూజలు జరిగాయి. శివ,కేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం కావడంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కేఈప్రభాకర్, కేడీసీసీ మాజీ ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, ఏపీఎస్పీ 2వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ షేక్ మహబూబ్ బాషా,త్రీ టౌన్ సీఐ శేషయ్య, భాజపా నేతలు గీతామాధురి, శ్రీరాములు,లోకేష్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి ఆధ్వర్యంలో ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర తన సతీమణి హిమబింధు తదితరులతో కలిసి అత్మీయ స్వాగతం పలికారు. పూజ అనంతరం తీర్థ,ప్రసాదాలు అందజేశారు.










## 669 సెల్ ఫోన్లు రికవరీ




### - బాధితులకు అందజేసిన ఎస్పీ విక్రాంత్ పాటిల్




మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు సెల్ ఫోన్ ల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు కర్నూలు పోలీసు వెబ్ సైట్ లో మొబైల్ ఐఎంఈ వివరాలు నమోదు చేస్తే వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్నా రికవరీ చేస్తున్నారు కర్నూలు పోలీసులు. ఈ నేపథ్యంలో ఏకంగా 669 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వయంగా బాధితులకు పోగొట్టున్న సెల్ ఫోన్‌లు అందజేశారు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి లభించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ లు రికవరీకి పాటుపడిన పోలీసులతోపాటు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రికవరీ చేసిన 669 సెల్ ఫోన్ ల విలువ దాదాపు రూ. కోటి ఇరవై లక్షలు ఉంటుందన్నారు. ఈ సంవత్సరంలో మూడవ సారి మొబైల్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.



### కర్ణాటక మాజీ ముఖ్యమంత్రితో

## భాజపా చీఫ్ భేటీ

మన గళం న్యూస్ నెట్ వర్క్ : కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీ.ఎస్.యెడియూరప్పను ఏ.పీ.భాజపా చీఫ్ పీ.వీ.ఎన్.మాధవ్ కలిశారు. తన నివాసంలో ఆయనతో మాధవ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారి సుధీర్ఘ రాజకీయ అనుభవం,సలహాలు, సూచనలు అందివ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

## ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



- నంద్యాల ప్రభుత్వాసుపత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం
- రోగులకు మెరుగైన వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

2 లో..

### టికెట్లు అమ్ముకునే

## సంస్కృతి టీడీపీది కాదు

### - రాష్ట్ర మంత్రి టీజీ భరత్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీకి కానీ, టీజీ కుటుంబానికి కానీ డబ్బులకు టికెట్లు అమ్ముకోవాల్సిన అవసరం లేదని, ఆ సంస్కృతి తమది కాదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీకి డిపాజిట్లు ఇస్తేనే టికెట్లు ఇస్తారన్న పుకార్లపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎవ్వరూ నమ్మొద్దని ఆయన తెలిపారు. వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల్లో నమ్మకం పొందిన వారికే టికెట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే నాలుగైదు సార్లు సమావేశాల్లో నాయకులు, కార్యకర్తలకు స్పష్టంగా అర్థమయ్యేలా చెప్పినట్లు తెలిపారు. కార్పొరేటర్ టికెట్ ఇచ్చే ముందు సర్వేలు చేయించి అందులో మొదటి స్థానంలో ఉన్న వారికే టికెట్ కేటాయింపు జరుగుతుందన్నారు. కార్పొరేటర్‌గా పోటీ చేసేందుకు అర్హత డబ్బు ఎంత మాత్రం కాదని, ప్రజల మనసు గెలిచిన వారికే టికెట్లు ఇస్తామని, ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. నాయకులు, కార్యకర్తల్లో గందరగోళం సృష్టించేందుకు పనికట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు మాటలు నమ్మొద్దని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మంత్రి టీజీ భరత్ చెప్పారు. నాయకులందరూ ప్రజల సమస్యలు, వార్డులో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

# 669 సెల్ ఫోన్లు రికవరీ




ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్‌లో మొబైల్ ఐఎంఈ వివరాలు తెలియజేస్తే రికవరీ చేయిస్తామని హామీ ఇచ్చారు. అత్యధికంగా రికవరీ చేసిన కర్నూలు ఫోర్త్ టౌన్ పీయస్- కర్నూలు డీఎస్పీ ఆఫీసు అటాచ్ మెంట్ లో పని చేస్తున్న శేఖర్ బాబు 96 మొబైల్స్, ఆదోని టు టౌన్ పీయస్ కు చెందిన నాగరాజు 30 మొబైల్స్ , ఇస్వీ పీయస్ కు చెందిన రామచంద్ర 16 మొబైల్స్ రికవరీ చేయడంతో వారిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, సీఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, నాగరాజా రావు, శివశంకర్,సైబర్ ల్యాబ్ సీఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

మనగళం, నంద్యాల టౌన్ : కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ప్రతిరోజు సుమారు 1500 మంది రోగులు వస్తున్న నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలను అన్నివిధాలుగా ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధ్యక్షతన జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి, కమిటీ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాల లోపాలు, వైద్య సిబ్బంది కొరత, పారిశుధ్యం, మానవ వనరులు, పరికరాల అవసరం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లాలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రి నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించనున్నట్లు స్పష్టం చేశారు. ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఆధునీకరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని, గతంలో క్రిటికల్ కేర్ యూనిట్‌కు భూమిపూజ చేసినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా మహిళల భద్రత, రక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి కూడా ఈరోజు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, పారామెడికల్ సిబ్బంది కొరతను తక్షణమే గుర్తించి, త్వరగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా జరిగే ఆపరేషన్లు ఎక్కువగా ఉంటే, ఆసుపత్రి అభివృద్ధికి అంతగా నిధులు సమకూరుతాయని చెప్పారు. ఆ నిధుల ద్వారానే ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలనీ, అనవసర సిజేరియన్ ఆపరేషన్లపై జిల్లా వైద్య శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసర ప్రాంతాల డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, ఆసు పత్రిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే గర్భంలో గర్ల్ బేబీల అబార్షన్లు ఎక్కువగా జరుగుతున్నాయన్న అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వాటిని నియంత్రించేందుకు కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో బెడ్ సామర్థ్యం, వైద్య విద్యార్థుల సౌకర్యాలు, వైద్య పరికరాల లభ్యత, సిబ్బంది ఖాళీలు వంటి అంశాలపై సమీక్షించామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు కొత్త ఏజెన్సీని కేటాయించామని, సెక్యూరిటీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వచ్చిన నిధులను ఆసుపత్రి అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రిలో టెక్నీషియన్ల కొరత, పరికరాల అవసరం, సిఎస్ఆర్ మరియు ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు.



సమావేశంలో ఆమోదించిన అంశాలు: గత ఏప్రిల్‌లో జరిగిన సమావేశం నుండి ఇప్పటివరకు అభివృద్ధికి ఖర్చు చేసిన వివరాలను పరిశీలించి ఆమోదం. పాత డీజిల్ బిల్లుల బకాయిలకు రూ.97,500/- చెల్లింపుకు ఆమోదం. ఎంసిహెచ్ బ్లాక్‌లో రోటరీ క్లబ్ సహకారంతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఆమోదం. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి ప్రతిపాదనలను పైఅధికారులకు సమర్పిస్తాం. ఐదు లక్షల రూపాయల లోపు పరికరాలను కలెక్టర్ నిధుల ద్వారా, ఐదు లక్షల దాటిన పరికరాలను ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా సమకూర్చే నిర్ణయం. సంబంధిత ఏజెన్సీ సహకారంతో మహాప్రస్థానం వాహనాలు సమకూర్చే నిర్ణయం. ప్రభుత్వ పథకం కింద ఏర్పాటు చేస్తున్న తృప్తి క్యాంటీన్‌ను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించనున్నట్లు ప్రకటించారు.

# దాడిలో గాయపడ్డ గోపాల్‌ను ఆసుపత్రిలో పరామర్శించిన కాకాణి పూజిత



నెల్లూరు,మన గళం, నెల్లూరులో దాడికి గురై తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రటరీ బదనాపురి గోపాల్‌ను వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత రెడ్డి బుధవారం ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న గోపాల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తెలుగుదేశం కార్యకర్తల చేతిలో విచక్షణారహిత దాడి జరిగిన ఘటన అత్యంత దారుణమని ఆమె తీవ్రంగా ఖండించారు. ఎస్టీ వర్గాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పనిచేస్తున్న గోపాల్‌పై హత్యాయత్నం జరగడం అంగీకారయోగ్యం కాదని ఆమె వ్యాఖ్యానించారు. గోపాల్ బాధను చూసి కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న మానసిక వేదన వర్ణించలేనిదని పూజిత అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని, ప్రజలకు రక్షణ లేకుండా పోయే పరిస్థితి నెలకొన్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలకు ఎవరి మీదైనా దాడి చేసి తప్పించుకోగలమన్న ధైర్యం ఎవరు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. తప్పు చేసిన వారికి తప్పకుండా శిక్ష పడాలని, జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోపాల్ కేసులో న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని, బాధిత కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని పూజిత హామీ ఇచ్చారు.

# జిల్లాల పునర్విభజనపై కీలక చర్చలు

## – ఉపసంఘ సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత

అమరావతి, మన గళం, రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన ప్రక్రియను వేగవంతం చేయడానికి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం బుధవారం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మంత్రి వంగలపూడి అనిత పాల్గొని అధికారులు, సహచర మంత్రులతో కలిసి పలు అంశాలపై లోతుగా చర్చించారు. కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ జిల్లాల పునర్వ్యవస్థీకరణ, మండలాలు%-%గ్రామాల పేర్ల మార్పులు, చేర్పులు వంటి అత్యంత కీలక అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. మంత్రి అనిత మాట్లాడుతూ, జిల్లాల పునర్విభజన ప్రజల సౌలభ్యం, పరిపాలనా సమర్థత, సేవల పారదర్శకత్వం దృష్టిలో పెట్టుకొని జరగాలని అభిప్రాయపడ్డారు. కొత్త జిల్లాల రూపకల్పనలో భౌగోళిక అంశాలు, జనసాంద్రత, వనరుల పంపిణీ, రవాణా సౌకర్యాలు, చరిత్ర -సాంస్కృతిక భావనలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ నిర్ణయం ప్రజల రోజువారీ జీవన విధానాన్ని ప్రభావితం చేసే అంశమని, అందువల్ల అత్యంత జాగ్రత్తగా, అధ్యయనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో కేబినెట్ సబ్‌కమిటీ సభ్యులు సత్య అనగాని, నాదెండ్ల మనోహర్, బీసీ జనార్ధన రెడ్డి, రామానాయుడు పాల్గొన్నారు. అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ, ఫీల్డ్ స్టడీ, ప్రతిపాదిత కొత్త జిల్లాల మ్యాప్, వనరుల పునర్విభజన అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చినట్లు తెలిసింది. పలు జిల్లాల్లో ప్రజాభిప్రాయ కార్యక్రమాలు నిర్వహించి, వాటి ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకునేందుకు సూచనలు వచ్చినట్టు తెలుస్తోంది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల పరిపాలనా పారదర్శకత పెరగడం, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమీపంగా



అందుబాటులో రావడం, అభివృద్ధి ప్రణాళికలు వేగవంతం కావడం వంటి ప్రయోజనాలు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. అయితే పేర్ల మార్పులు, చేర్పుల విషయాల్లో స్థానిక ప్రజాభిప్రాయాన్ని తప్పనిసరిగా పరిగణించాలనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

# చంద్రగిరిలో కోటి సంతకాల సేకరణ ప్రారంభం



మన గళం, చంద్రగిరి : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం బుధవారం పాకాల మండలం బందార్లపల్లిలో ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని, మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమం ప్రారంభమైనట్లు పార్టీ నేతలు తెలిపారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సంతకాలు చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ వైద్య విద్య, వైద్య సేవలు ప్రజలకు దూరం కాకూడదన్న భావనతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి మద్దతు తెలుపుతున్నారు. బందార్లపల్లిలో ప్రతి ఇంటిని సందర్శించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రులకు అనుబంధంగా ఉన్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేదలకు వైద్య విద్య దూరమవుతుందని, అలాగే పెద్ద ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించడంపై కూడా ప్రభావం పడుతుందని వివరించారు. జగనన్న ప్రభుత్వంలో పొందుతున్న పింఛన్లను రద్దు చేశారంటూ పలువురు మహిళలు చెవిరెడ్డికి ఫిర్యాదు చేశారు.

# ‘వసంతం-2025’ చేనేత ప్రదర్శనకు నారా లోకేశ్ శ్రీకారం





మన గళం డెస్క్ : విజయవాడ ఎంజీ రోడ్డులోని శ్రీ శేషసాయి కల్యాణ వేదికలో క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ‘వసంతం-2025’ చేనేత చేతివృత్తుల ప్రదర్శనకు మంత్రి నారా లోకేశ్ ప్రారంభం పలికారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వచ్చిన చేనేత, చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులతో 70కి పైగా స్టాల్స్ ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేయడం విశేషం. స్టాల్స్‌ను సందర్శించిన లోకేశ్, చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సహజసిద్ధ రంగులతో తయారుచేసిన చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరుగుతోందని, ఈ రంగంలో నూతన ఆవిష్కరణలు అవసరమని అన్నారు. ఈ సందర్భంగా ‘కొత్తూరు వసంత వర్ణ’ అనే కొత్త చేనేత బ్రాండ్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ బ్రాండ్ ద్వారా సహజ రంగులతో తయారైన వస్త్రాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రదర్శనలో సాంప్రదాయ హ్యాండ్‌లూమ్ వర్క్, నేచురల్ డై టెక్స్టైల్‌లు, హ్యాండ్‌క్రాఫ్ట్‌లు, స్థానిక కళల ప్రత్యేక ఉత్పత్తులు ఆకర్షణగా నిలిచాయి. నగరవాసులు, చేనేత అభిమానులు, డిజైనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. ప్రదర్శన కొన్ని రోజులు కొనసాగనుంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ప్రకృతి వ్యవసాయంతో అనేక లాభాలు

- రెండు, మూడు రకాల పంటలు సాగు చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి





మనగళం, కర్నూలు సిటీ : ప్రకృతి వ్యవసాయం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని, రెండు, మూడు రకాల పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి రైతులకు సూచించారు. బుధవారం కల్లూరు మండలంలోని పెద్ద టేకూరు, తడకనపల్లె గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని రైతులతో మాట్లాడారు. ప్రకృతి పద్ధతుల్లో సాగు చేయడం వల్ల ఖర్చులు తగ్గి, నేల సారవంతం అవుతుందన్నారు. మితి మీరిన విధంగా పురుగు మందులు వాడడం వల్ల ఆరోగ్య పరంగా, పర్యావరణ పరంగా దుష్ప్రభావాలు ఉంటాయని, వాటి వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. నీరు అందుబాటులో ఉన్న పొలాల్లో కాయగూరల వంటి తక్కువ పెట్టుబడి పంటలు సాగు చేస్తే రైతులకు మంచి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. మండల వ్యవసాయ అధికారుల వివరాల ప్రకారం, కల్లూరు మండలంలో 16,934 మంది రైతులు మొత్తం 42,033 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారన్నారు. ఇందులో ప్రధానంగా పత్తి, ఉల్లి పంటలు అధికంగా సాగు చేసినట్లు తెలిపారు. పెద్ద టేకూరు గ్రామానికి చెందిన రైతు కోటయ్య శనగ పంటను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు కోటయ్య మాట్లాడుతూ 2.5 ఎకరాల్లో పంట సాగు చేస్తున్నాను. ఎకరానికి సుమారు రూ.15వేల నుండి రూ.20 వేల వరకు ఖర్చవుతుంది.వాతావరణం అనుకూలిస్తే ఎకరానికి 6%-%8 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉంది అని కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు దస్తగిరి పొలాన్ని సందర్శించారు. ఆరు ఎకరాల్లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంట పరిస్థితులను పరిశీలించారు. ఒకే పంటపై ఆధారపడకుండా, రెండు మూడు రకాల పంటలను సాగు చేస్తే ఒక పంట రాకపోయినా, ఒక పంటకు ఆదాయం వస్తుందని రైతులకు సూచించారు.తడకనపల్లె లో పశువుల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ : తడకనపల్లె గ్రామంలోని పశువుల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ 40 గేదలు ఉన్నాయని, గ్రామంలో రోజుకు 500 లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయని, వాటితో రోజుకు సుమారు 100 కిలోల పాల కోవా తయారు చేస్తున్నారని అధికారులు వివరించారు. జిల్లాలో ఈ పశువుల కేంద్రం మోడల్‌గా నిలుస్తుందని పేర్కొంటూ, ప్రతి రైతు వ్యవసాయం తో పాటు పాడి పశువుల ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని మరింత మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ సహేరబి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పక్షాన పోరాటమే లక్ష్యం



మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయడమే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర సభ్యుడు గోరంట్లప్ప పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ 19వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్ష కార్యదర్శులు ఎం శివశంకర్, ఎర్రమల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరంట్లప్ప, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరంట్లప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క సమస్యను కూడా పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. అధికారంలో లేని సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ భ్రమలు కల్పించి.. అధికారంలోకి వచ్చాక ఒక సమస్యను పరిష్కరించడం లేదని విమర్శించారు. జర్నలిస్టులకు అక్రిడేషన్లను ఎందుకు మంజూరు చేయడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలాల విషయంలో కూటమి ప్రభుత్వ నేతలు పూటకో మాట మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎక్కడికక్కడే మీడియా స్వేచ్ఛ ను హరించి జర్నలిస్టులపై కేసులు పెట్టడం అన్యాయమన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రక్షణ చట్టం తేవాలని కోరుకున్న పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రైతు ఇప్పించాలని అధికారులను కోరారు. సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. త్వరలోనే అక్రిడేషన్ లతోపాటు ఇళ్ల స్థలాల అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని చెప్పారు. జిల్లాలో జర్నలిస్టులు ఎక్కడైనా సమస్యలను ఎదుర్కొంటుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ హుస్సేన్, సాక్షి, ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జిలు శ్రీనివాసులు నాయుడు, పానుగంటి చంద్రయ్య, సీనియర్ రిపోర్టర్లు చంద్రశేఖర్, చంద్రమోహన్ , వినయ్ కుమార్, రవి ప్రకాష్, రామకృష్ణ, ప్రతాప్, అనిల్, మణిబాబు, నర్సిరెడ్డి, భాస్కరరావు, బాలకృష్ణ, ఓర్వకల్ మధు, తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలి





మనగళం, కర్నూలు : కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని గార్గేయపురం గ్రామంలో బుధవారం బీజేపీ నాయకులు ఆత్మనిర్భర్ భారత్ - స్వయం సమృద్ధి భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు వేల్పుల గోపాల్ మాట్లాడుతూ మన దేశంలో తయారైన వస్తువులను ప్రతిఒక్కరూ వినియోగించాలని, స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని పిలుపునిచ్చారు. స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థని పటిష్టపరిచి దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలన్నారు. స్వదేశీ నినాదంతో ముందుకు సాగినట్లయితే దేశంలో నూతన పరిశ్రమలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చన్నారు. ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఏ దేశమైనా అంతర్జాతీయ వేదికలపై తన వానిని బలంగా వినిపించగలదని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి, మండల ఇంచార్జ్ లోకేష్, మండల అధ్యక్షులు బెస్త ఈరన్న, ప్రేమనంద్, బాలచంద్, యాకోబు, మౌలాలి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక సప్తాహం



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరం మాధవనగర్ నందు కొలువైన శివరామాలయం నందు ఏడు రోజుల నుండి జరుగుతున్న ధార్మిక సప్తాహం బుధవారం సాయంత్రం అత్యంత వేడుకగా ముగిసింది. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు విశిష్ట పండితులచే ధార్మిక ప్రవచనాలు, స్థానిక శ్రీరంగధామం పారాయణ బృందం అధ్యక్షులు బిలకంటి మురళి ఆధ్వర్యంలో విష్ణు సహస్రనామ పారాయణం, హనుమాన్ చాలీసా, భజనలు శ్రవణానందకరంగా సాగినది. బుధవారం కార్తిక పౌర్ణమి విశిష్టతపై జి.బలరామాచార్య ప్రవచించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయకమిటీ అధ్యక్షులు అత్తలూరు రాఘవేంద్ర కుమార్, కార్యదర్శి యివటూరి కోటేశ్వరరావు, కోశాధికారి ఇస్కాల రాజశేఖర్, కమిటీ సభ్యులు, పారాయణబృందం సభ్యులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో అదనపు పోలింగ్ కేంద్రాలు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అందరికీ అందుబాటులో ఉండే విధంగా అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై చర్చించామన్నారు. గత అనుభవాల ఆధారంగా ఓటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఒక్కో పోలింగ్ బూత్‌లో 1,200 మంది ఓటర్ల వరకు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అధికారులు, బీఎల్వోలు సంయుక్తంగా 60 నూతన పోలింగ్ బూత్‌లు, 11 పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పులు, 25 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పులు గుర్తించినట్లు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారని, అందరి ఆమోదంతో ఈ మూడు అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఎన్నికల సంఘానికి పంపనున్నట్లు ఆర్వో తెలిపారు. అదే విధంగా ఓటర్లు 18 ఏళ్లు పూర్తయినవారు నూతన ఓటు కోసం ఫారం-6, చనిపోయిన ఓటర్ల తొలగింపు కోసం ఫారం-7, ఓటరు కార్డు సవరణ కోసం ఫారం-8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలు నూతన బీఎల్ఏ (బీఎన్ఏ) జాబితాను పార్టీల వారీగా సమర్పించాలని కోరారు. ఫారం 6, 7, 8 కోసం స్థానిక బీఎల్వోను సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి కుమార్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ నిరాశ్రయుల వసతి గృహం తనిఖీ



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి సూచనల మేరకు కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం శ్రీరామ నగర్ నందు గల వేదాస్ పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయానికి సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి వసతి సౌకర్యాలు,ఆహారం, పరిశుభ్రతపై ఆరా తీశారు. ఒక రూమ్ లో సీలింగ్ పెచ్చులు ఉడి పోవడాన్ని చూసి వసతి గృహ నిర్వాహకురాలుతో మాట్లాడారు. ఆ రూమ్ లో పండుకునేందుకు ఎవరినీ అనుమతించొద్దని సూచించారు. తొందరగా సీలింగ్ రిపేర్ చేయించాలని సూచించారు. వేదాస్ వసతి గృహ నిర్వాహకురాలు ఈ వసతి గృహాన్ని నడపటానికి గవర్నమెంట్ నుండి నిధులు రావడం లేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల నుండి విరాళాలు సేకరించి నిరాశ్రయులకు ఆహారాన్ని వసతి సదుపాయాలు అందిస్తున్నామని, రెంటేడ్ బిల్డింగ్ అని రెంట్ కట్టడానికి కూడా నిధులు మంజూరు చేయడం లేదని తెలిపారు. ఈ విషయాలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని న్యాయమూర్తి హామీ ఇచ్చారు. వసతి గృహ నిర్వహణ మెరుగుపరుచుకోవాలని, నిరాశ్రయులకు కావాల్సిన నీరు, ఆహారం, పరుపులు, మరుగుదొడ్లు లాంటి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది రాంపుల్లయ్య తదితరులు పాల్గొనారు

# రాజధాని అమరావతికి ప్రత్యేక రైళ్లు నడపాలి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరం నుండి మన రాజధాని అమరావతికి ప్రత్యేక రైళ్లు నడపాలని కోరుతూ కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు బుధవారం ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ వినతి పత్రం అందజేశారు. రాజధాని చాలా దూరంలో ఉందని, బస్సుల్లో ప్రయాణం అంటే ఘాట్ రోడ్డు నందు వెళ్ళవలసి వస్తుందని వారు ఎంపీకి తెలిపారు. శ్రీశైలం ఘాట్ లో రోడ్డు ట్రాఫిక్ జామ్ అయ్యి గంటల తరబడి రాకపోకలు నిలిచిపోయిన సందర్భాలను వారు గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రతిరోజు విజయవాడకు ఉదయం ఇంటర్సిటీ, రాత్రి 8 గంటలకు ఎక్స్ ప్రెస్ నడిపేలా చొరువ తీసుకోవాలని ఎంపీని వారు కోరారు.

# సెనగలు తేమ ఎక్కువ ఉన్నందువల్ల ఎండు తెగులు నివారణను రైతులకు సూచించిన కోడుమూరు ఎం ఏ ఓ

మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలోని కోడుమూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం సెనగ పంటలో నిర్వహించారు కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ రైతులతో కలిసి ప్రస్తుత పంటల గురించి చర్చించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెనగలు తేమ ఎక్కువ ఉన్నందువల్ల ఎండు తెగులు మరియు మొక్కలు పసుపు పచ్చ కలర్ కు వస్తున్నాయి కాబట్టి ఎకరాకు కార్బన్డిజం లేదా %ఝఅషీఓవఎ 500 స్త్రతీఝఎం% స్ప్రే చేసుకోవాలి అలాగే పచ్చ పురుగు గుడ్డు నివారణ కోసం వేప నూనెను ఎకరాకి ఒక లీటర్ చొప్పున స్ప్రే చేసుకోవాలి తగిన ఫలితం వస్తుందని ఈ సందర్భంగా రైతులకు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.




# పార్టీ కార్యకర్తల సంక్షేమమే
## తెలుగుదేశం పార్టీ ధ్యేయం



మన గళం కోడుమూరు: కొడుమూరు నియోజకవర్గంలో ఐదు మంది కార్యకర్తలకు పార్టీ క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించుకోవడం వలన వారికి ఇప్పుడు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద యాక్సిడెంట్లో మరణించిన ప్రతి క్రియాశీల కార్యకర్తకు 500000 రూపాయలు రావడం జరిగింది.కొడుమూరు నియోజవర్గ ఎంఎల్ఏ శ్రీ బొగ్గుల దస్తగిరినీ కలిసి ఇన్సూరెన్స్ అందుకున్న కార్యకర్త కుటుంబాలు అందరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు, ముఖ్యంగా కార్యకర్తల కోసం దేశంలో ఏ పార్టీ కి లేని ఇన్స్యూరెన్స్ ను ప్రవేశపెట్టిన నారాలోకేష్ కి, %మీూ% బొగ్గుల దస్తగిరికి కర్నూలు జిల్లా %ఖణణజ% ఛైర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఎల్లపుడు పార్టీ కి రుణపడి ఉంటామని తెలిపారు.

చనిపోయిన టీడీపీ పార్టీ క్రియాశీల సభ్యత్వం ఉన్నటువంటి సభ్యుల వివరాలు వివరాలు వారి సభ్యత్వ నమోదు సంఖ్యలు .

(1) వరలక్ష్మి దామ 15779678

(2) రామగోవిందు దామ -08770073

(3) నాగరాజు బోయ 20850800

(4) జయన్న ఎస్ 99033090

(5) సుధాకర్ -25850800 వీరందరికీ యాక్సిడెంట్లు ఇన్సూరెన్స్ మొత్తాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల టీడీపీ కన్వీనర్ అనుగొండ రామకృష్ణ రెడ్డి కోడుమూరు స్థానిక నాయకులు బలరామ్ సురేష్ మహేష్ తదితరులు పాలుగోనారు.

# నిబద్ధతతో పని చేసే వారికి కమిటీల్లో ప్రాధాన్యత
## గ్రామ, అనుబంధ విభాగాల ఏర్పాటుపై దిశానిర్దేశం





మన గళం కోడుమూరు: కోడుమూరు మండలం అనకొండ గ్రామంలో కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. టిడిపి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ అడ్డు కోసం, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల ఏర్పాటుపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన నియోజవర్గం నుంచి కోటి సంతకాల కార్యక్రమాన్ని, గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలన్నీ ఫోకస్డ్‌గా ముందుకెళ్లాలని ఆర్గనైజేషన్ స్ట్రక్చర్‌పై సీరియస్‌గా దృష్టిపెట్టాలన్నారు. కమిటీల నియామకాలు పకడ్బందీగా చేయాలని.. ఎక్కడా పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆయన సూచించారు. అనుబంధ విభాగాలు గట్టిగా నిలబడినప్పుడే ఎన్నికల్లో ధీటుగా నిలబడతామన్నారు. గ్రామ స్థాయి వరకు పదాతి దళం సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. కొన్ని విభాగాలు మరింత ఫోకస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి బాటలు వేయాలన్నారు. కమిటీల ఏర్పాటుపై సీరియస్‌గా దృష్టిపెట్టాలని.. కమిటీలన్నీ పూర్తయితే మన బలం మరింత పెరుగుతుందని చెప్పారు. పదవులు అలంకారప్రాయంగా కాకుండా పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలన్నారు. పదవులు పొందిన వారంతా తగిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. క్రియాశీలకంగా ఉండగలిగేవారికి కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలని, మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేద్దామన్నారు. మరోసారి మన నాయకుడు జగన్‌ని సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు.అనుబంధ విభాగాలకు సంబంధించి అందరం కలిసి పనిచేద్దామని మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానీ రచ్చబండ- కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మనమంతా కలిసి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెడదామన్నారు. తాను అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకువెళతానని తెలియజేశారు మన అనుబంధ విభాగాలు స్థానికంగా ఉన్న సమస్యలపై ఎప్పటికప్పుడు ఫోకస్ చేసి ప్రజల తరుపున నిలబడదామన్నారు. మన కార్యక్రమాలన్నీ కూడా ఎప్పటికప్పుడు మీడియాలో, సోషల్ మీడియాలో ప్రమోట్ చేసుకుని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళదామని సూచించారు. జగనన్నను మరోసారి సీఎం చేసుకునేందుకు మనమంతా గట్టిగా పనిచేద్దామని, ప్రజల తలరాతలు మారాలంటే, వారికి మంచి భవిష్యత్ అందాలంటే జగనన్న మరోసారి సీఎం అవ్వాలని ఆదిమూలపు సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు మండల కన్వీనర్ రమేష్ నాయుడు, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రవికుమార్ రెడ్డి, కర్నూలు మండల కన్వీనర్ మోహన్ బాబురాజా రెడ్డి చిన్న వెంకటేశ్వర రెడ్డి, పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, ఎంపీటీసీ సుంకన్న, నడిపి రాముడు, వెంకటేష్, సురేష్, వెంకట రాముడు, రఘురాముడు, యేసు రాజు,భాస్కర ఆచారి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమల మహాపాదయాత్రకు కోడుమూరు నుండి అయ్యప్ప భక్తులకు ఆహ్వానం





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా, కోడుమూరు పట్టణానికి చెందిన బెస్త నరసింహులు గురుస్వామి ఈ సంవత్సరం నవంబర్ 8 వ తేదీన కోడుమూరు నుండి శబరిమలకు తన 5వ సారి మహా పాదయాత్ర చేయనున్నారు. ఈ మహా పాదయాత్రలో పాల్గొనదలచిన అయ్యప్ప భక్తులు స్వాములు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకొని, యాత్రకు సిద్ధం కావాలని, ఈ పవిత్ర యాత్రలో భాగస్వాములు కావాలని కోరుతున్నాము అలాగే ఈ పాదయాత్రకు వెళ్తున్న స్వామికి భక్తులు తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేయగలరని ఇవ్వవలసిన దాతలు కోడుమూరు అయ్యప్ప స్వామి దేవాలయ నిర్వాహకులకు ఇవ్వవలెనని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.


# బీఏ, ఎం ఏ విద్యార్థులకూ... ఉద్యోగ అవకాశాలు ఎక్కువే

మనగళం, కర్నూలు సిటీ : యువత ఆర్ట్స్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, బీఏ, ఎం ఏ చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాలక్రమంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్ట్స్ గ్రూపు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. గతంలో ఉన్న పరిస్థితి మళ్లీ మొదలైందన్నారు. గతంలో ఎంతోమంది చరిత్ర పురుషులు బీ ఏ, ఎం ఏ చదువుకున్నవారేనని ఆయన గుర్తు చేశారు. గతంలో ఐఏఎస్, ఐపీఎస్ సాధించిన చరిత్ర పురుషులు ఎక్కువగా ఆర్ట్స్ విద్యనభ్యశించారన్నారు. ఆర్ట్స్ గ్రూపుల విద్యార్థులకే చరిత్ర, సామాజిక పరిస్థితులపై ఎక్కువగా అవగాహన ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే గ్రూప్స్ లో ఈ విద్యార్థులు ముందుంటున్నారని చెప్పారు. పిల్లల ఇష్టం, సామర్థ్యం మేరకు వారిని ప్రోత్సహించాలే తప్పా, మనకిష్టమైన ఇతర గ్రూపులు చదువాలని బలవంతం చేయడం మూలంగా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆర్ట్స్ విద్య తక్కువ కాదనే విషయాన్ని తల్లిదండ్రులు తెలుసుకుని మెలగాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.



# ప్రతి ఇంటా స్వదేశ ఇంటింటా స్వదేశీ కార్యక్రమం లోబీజేపీ నాయకులు






మనగలం :సున్నిపెంట : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ పిలుపు మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీ అభిరుచి మధు సూచన మేరకు ఈ రోజు సున్నిపెంట గ్రామం నందు మండల అధ్యక్షులు చదువుల శ్రీను ఆధ్వర్యంలో ప్రతి ఇంటా స్వదేశ ఇంటింటా స్వదేశీ కార్యక్రమంలో భాగంగా స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ షాపుల మీదుగా దుకాణాలకి, ఆటో, స్టిక్కర్లు అతికించి కరపత్రాలు అందించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చదువుల శ్రీను గారు మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పిలుపుమేరకు జీవితంలో సాధ్యమైనంత వరకు మన జాతీయ ఉత్పత్తులనే ఉపయోగించాలని దిగుమతి చేసిన వస్తువులకు బదులుగా స్వదేశీ వస్తువులని ఎన్నుకోవాలని ఇంటిలోను పనిలోనూ సమాజంలోనూ జాతీయ ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాలని మన దేశ అన్నదాతలు మరియు చేతి వృత్తి కళాకారులకు మద్దతిచ్చి స్థానిక పరిశ్రమలను ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయిరాజ్, బోయ మల్లికార్జున, మండల రామకృష్ణ,వేముల శీను, ఏసుదాస్,రఫీ, ఆనంద్,రాజా తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా సామూహిక వడిబియ్యం





మనగళం, పాణ్యం : నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన సామూహిక వడిబియ్యం వేడుకగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల పుల్లయ్య స్వామి, నారాయణస్వామి, వీరస్వామి, కార్యనిర్వాహణాధికారి రామక్రిష్ణ ఆధ్వర్యంలో పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, ఎస్సై నరేంద్రనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో సంతానలేని మహిళలకు సామూహిక వడి బియ్యం కార్యక్రమం పండుగలా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి యేగాక ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులందరూ శ్రీవల్లి సహిత సుబ్రహ్మణ్యం స్వామివార్లను దర్శించుకుని అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపము నందు సంతాన లక్ష్మి పూజ నిర్వహించారు. సంతానము లేక హాజరైన సుమారు 4 వేలు మందికి చీర, సారెతో ఉచితంగా ఇవ్వబడిన బియ్యము పోసి సంతాన లక్ష్మి పూజ చేయించి వేదమంత్రములతో ఆశీర్వదించారు. అనంతరం హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, శివరామిరెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, ఎన్సిసి విద్యార్థులు, వివిధ సేవకులు, గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

రహదారులు కాదు.... ప్రమాదాల మార్గాలు!
– గుంతల రోడ్లు... ప్రాణాలకు గండం

తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ, ప్రజలు నిత్యం ప్రయాణించే రహదారుల పరిస్థితి మాత్రం ఆ మాటకు పూర్తి భిన్నంగా ఉంది. నగరాల్లోనూ, గ్రామాల్లోనూ రహదారులు గుంతలతో, పగుళ్లతో ప్రమాదకరంగా మారాయి. వర్షాలు పడిన ప్రతీసారి రోడ్లు చెరువుల్లా మారి, ప్రయాణం ఓ భయంకర అనుభవంగా మారుతోంది. ఈ దుస్థితి వల్ల జరిగే ప్రమాదాలు కేవలం అనుకోని అపఘాతాలు కాదుఇది వ్యవస్థపరమైన నిర్లక్ష్యం.

ప్రతి సంవత్సరం రహదారి గుంతల కారణంగా వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక గుంతను సరిచేయడానికి తక్కువ ఖర్చే అవుతుంది, కానీ ఆ గుంత ఒక కుటుంబాన్ని శాశ్వత విషాదంలోకి నెట్టేస్తోంది. గాయపడిన వారు వేదన, వైద్య చికిత్స ఖర్చులు, కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు ఇవన్నీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వచ్చిన భారాలు. ప్రమాదం తర్వాత ప్రకటనలు, హామీలు, పరిశీలనలు చేస్తారని చెప్పినా, అదే రహదారులు కొద్ది రోజుల్లో మళ్లీ పాత దుస్థితికి చేరిపోతున్నాయి.

రోడ్లు ఒక్క సీజన్‌కే ఎందుకు కరుగుతున్నాయి? ఈ ప్రశ్నను ప్రభుత్వాలు తప్పించుకోలేవు. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం, పారదర్శకత ఉండడం అనేవి మౌలిక అంశాలు. కానీ కాంట్రాక్టులు కేవలం కమీషన్‌ల కోసం అప్పగించడం, నాసిరకమైన మెటీరియల్‌తో పనులు చేయడం వలన రోడ్లు దీర్ఘకాలం నిలబడవు. ఇది ప్రజా ధనం దుర్వినియోగం మాత్రమే కాదు, ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే నేరం కూడా. పనులు పూర్తయ్యాక పరీక్షించడం, బాధ్యత వహించే వ్యవస్థ ఉండాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వాలు భారీ రోడ్డు ప్రాజెక్టులు, ఫ్లైఓవర్లు, ఎక్స్‌ప్రెస్ వేలు, రింగ్ రోడ్లు అంటూ ప్రచారాలు చేస్తుంటాయి. కానీ ప్రజలు రోజూ ఉపయోగించే కాలనీల రోడ్లు, గ్రామీణ రహదారులు, మండల మార్గాలు మాత్రం మరుగునపడ్డాయి. అభివృద్ధి అంటే కేవలం పెద్ద నిర్మాణాలు కాదుబీ ప్రతి పౌరుడికి సురక్షితంగా ప్రయాణించే హక్కు కల్పించడం. ప్రజలు హెల్మెట్ పెట్టుకోకపోతే జరిమానా వేయడం మంచిదే, కానీ ప్రమాదానికి కారణమైన రహదారి గుంతపైన ఎవరికి బాధ్యత విధించరు? ఇది వ్యవస్థలోని అసమానతను బయటపడేస్తోంది.

రహదారుల సరైన నిర్వహణ కోసం కఠినమైన చట్టాలు, పారదర్శక టెండర్లు, బాధ్యత వహించే అధికారుల వ్యవస్థ అవసరం. ప్రజల ఫిర్యాదులకు స్పందించే విధానం, రహదారి పనులు చేసిన కాంట్రాక్టర్లపై నాణ్యత పరీక్షలు, వైఫల్యం అయితే బ్లాక్‌లిస్ట్ చేయడం వంటి చర్యలు తప్పనిసరి. రోడ్ల మరమ్మత్తు పనులు ఎప్పుడైనా, ఎవరి అనుమతితో జరుగుతున్నాయో ప్రజలకు తెలిసేలా సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి. పౌరులు కూడా సమస్యలను ఫోటో, లొకేషన్‌తో పంచుకోగల ప్లాట్‌ఫారమ్ అవసరం.

చివరగా, రోడ్లు దేశ అభివృద్ధి దారులు. కానీ తెలుగు రాష్ట్రాలలో ఈ దారులే ప్రాణాంతక ప్రయాణాలకు కారణమవుతున్నాయి. దీన్ని కేవలం రహదారి సమస్యగా కాక, జీవన హక్కుకు సంబంధించిన అంశంగా చూడాలి. ప్రజలను రక్షించడం ప్రభుత్వ మొట్టమొదటి బాధ్యత. అది రోడ్డు మీద నడిచే ప్రతి అడుగు సురక్షితంగా ఉండేలా చూసినప్పుడే నెరవేరుతుంది. బాస్, ఇప్పుడు ప్రజలు మౌనం వీడాలి. ప్రశ్నించాలి, ఒత్తిడి తీసుకురావాలి. గుంతల రహదారులు మన భవిష్యత్తును గుంతలో పడేయకుండా కాపాడుకోవాలంటే ఇప్పుడు చర్య తీసుకోవాల్సిన సమయం ఇదే.

# ప్రతి ఇంటింటా స్వదేశ వస్తువులను వాడాలి బిజెపి

మన గళండోన్ పట్టణంలో ఈరోజు బుధవారంకేంద్ర ప్రభుత్వం "ఆత్మనిర్భర్ భారత్" అనే నినాదంతో ప్రతి ఇంట స్వదేశీ %-% ఇంటింట స్వదేశీ అనే పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ దేశీయ వస్తువులనే వాడాలని ఆహ్వానం ఇచ్చింది. కావునఅందులో భాగంగా డోన్ లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించాలని తెలిపిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, వారు మాట్లాడుతూ విదేశీ వస్తువులు మనం దిగుమతి చేసుకొవడం వలన మన ఆర్థిక అభివృద్ధి విదేశీయుల చేతిలో వెళ్ళిపోతుంది మనం వెనుకబడుతాము అని కావున మనం స్వదేశీ తయారు చేసిన వస్తువులు వాడాలి అని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు %ఎఖ%నాయుడు, జిల్లా నాయకులు జీవీ చలపతి రావు, వేమారెడ్డి, చాంద్ బాషా, రామ మధయ్య, నవీన్, రామకృష్ణ రెడ్డి మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు స్వదేశీవస్తువులు వినియోగం చేస్తాము అని ప్రమాణం చేశారు. స్వదేశీ నినాదం కాదు,మన జీవన విధానం మన అందరిదీ ఒకటే మంత్రం ఒకల్ ఫర్ లోకల్, ఒకటే మార్గం ఆత్మ నిర్భరభారత్,ఒకటే లక్ష్యం వికసితభారత్.



# 9వ తేదీ నంద్యాలలో ఏఐటియుసి జిల్లా జనరల్ బాడీ సమావేశం

– ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ రాక

మన గళండోన్ ఈనెల నవంబర్ 9వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంలో నేషనల్ పీజీ కాలేజీలో ఏఐటీయూసీ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మునెప్ప సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు హాజరవుతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య ఏఐటియుసి డోన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. అన్వర్ జి.అబ్బాస్ మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు పోరాటాన్ని రూపొందిస్తామని తెలిపారు. కేంద్రంలో పరిపాలిస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు కోడ్స్ గా తీసుకొచ్చి కార్మిక హక్కుల హరించడం కాక ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేశికరించి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్లో విశాఖ ఉక్కు ప్రైవేటుకించరించడం ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన పథకం స్కూల్ స్కావెంజర్స్ స్కీమ్ వర్కర్ల సమస్యలు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులైన మెడికల్ మున్సిపల్ విద్య విద్యుత్ అనేక రంగాల్లో సమస్యల పైన ఆ సంఘటన కార్మికులైన ఆటో హమాలీ బిల్డింగ్ వర్కర్స్ స్ట్రీట్ వండర్స్ వ్యవసాయ కార్మికులు గ్యాస్ వర్కల్లు ఒంటెద్దు బండ్ల వర్కర్లు నంద్యాల జిల్లాలో ప్రధానంగా నాపరాల గనుల్లో పనిచేస్తున్న అమాలి కార్మికులు అనేక రంగాల కార్మిక సమస్యలపై చర్చించి సమరశీల పోరాటాలకు వేదిక కానున్నాయని కనుక అన్ని మండల నియోజకవర్గ కేంద్రాల నుండి ఏఐటీయూసీ ముఖ్యమైన అన్ని రంగాల నుండి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# శాస్త్రీయ దృక్పథం బాల్యం నుంచే పెంపొందించాలి

మనగళం, కర్నూలు : బాల్యం నుంచే బాలబాలికలలో శాస్త్రీయ భావాలను పెంపొందించాలని క్లస్టర్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ హెచ్. అక్తర్ భాను, డాక్టర్ రాంగోపాల్ రావు పిలుపునిచ్చారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా కర్నూలు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని పలు పాఠశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు వివిధ పాఠశాలల్లో బహుమతులు అందజేశారు. డార్విన్ జీవపరిణామ సిద్ధాంతం ద్వారా సైన్స్ సాధించిన పురోగతిని తార్కాణంగా తెలుపవచ్చునని, మూఢనమ్మకాలను తొలగించుకోవాలని డాక్టర్ భాను గారు ఉద్బోధించారు. "నెహ్రూ జీవితం పిల్లలపై ప్రభావం" అనే అంశంపై వ్యాసరచన, "శ్రమవిలువ తెలిపే వివిధ వృత్తులు" పై చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో హెచ్.ఎం. మెర్సీ, కో ఆర్డి నేటర్ పద్మ,ఉపాధ్యయులు రాంచంద్ ఆయా పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు బాలోత్సవ కమిటీ ఆఫీస్ బేరర్స్ ఎల్లా గువేరా, సాయి ఉదయ్ లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భవన నిర్మాణం చేపట్టాలి

మనగళం, ఎమ్మిగనూరు : అంబేడ్కర్ భవనాన్ని నిర్మించాలని కోరుతూ బుధవారం ఎమ్మిగనూరు డిటి వీరేంద్ర గౌడ్ కు అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ, దళిత బహుజన జెఏసీ కన్వీనర్ నరసప్ప, సుమల చార్లెస్, దళిత బహుజన జేఏసీ చైర్మన్ గడ్డం నాగేంద్ర వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ భవనానికి కేటాయించిన స్థలంలో వెంనే బౌండరీ ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు. అక్కడ రేకుల షెడ్లు వేసుకొని ఐరన్ ప్లాట్ లను నడుపుతున్న వ్యక్తులు ప్రైవేటు వ్యక్తులకు రెంట్లు ఇస్తున్నారని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయాన్నారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని ఆ రెంటు వసూలు చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకొవాలన్నారు. స్థల నిర్మాణ విషయంలో కాలయాపన చేస్తే రాడికల్ ఉద్యమాలకు పూను కుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కీర్తన సింగ్, భీమన్న, ప్రసన్న, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# టాటా ట్రస్ట్స్‌కు మెహ్లీ మిస్త్రీ రాజీనామా..

ముంబై, నవంబర్ 5, మనగళం,: టాటా గ్రూప్‌కు సన్నిహితుడు, వ్యాపారవేత్త మెహ్లీ మిస్త్రీ టాటా ట్రస్ట్ ట్రస్టీ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ నిర్ణయాన్ని ఆయన ట్రస్ట్ చైర్మన్ నోయల్ టాటాకు లేఖ ద్వారా తెలియజేశారు. రతన్ టాటా నెలకొల్పిన విలువలు, ట్రస్ట్ ప్రతిష్ట చెరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ట్రస్ట్‌లో జరుగుతున్న భిన్నాభిప్రాయాలు, అంతర్గత చర్చలు సంస్థ ప్రతిష్టకు నష్టం కలిగించవచ్చని, ఈ వివాదాల్లో ట్రస్టులు చిక్కుకోవడం సరికాదని స్పష్టం చేశారు. "రతన్ టాటా ఎల్లప్పుడూ వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజాహితాన్నే ముందుపెట్టేవారు. ఎవ్వరూ సంస్థ కంటే గొప్పవారు కారు. ఆ స్ఫూర్తినే కొనసాగించాలనుకుంటున్నాను" అని మెహ్లీ మిస్త్రీ లేఖలో పేర్కొన్నారు. మెహ్లీ మిస్త్రీ మూడు సంవత్సరాల పదవీకాలం అక్టోబర్ 27తో ముగిసింది. అక్టోబర్ 17న జరిగిన సమావేశంలో ఆయనను జీవితకాల ట్రస్టీగా కొనసాగించాలన్న ప్రతిపాదన వచ్చినప్పటికీ, ముగ్గురు ట్రస్టీలు ఆమోదం ఇవ్వకపోవడంతో ఆ నిర్ణయం నిలిచిపోయింది. ఈ పరిణామాల నేపథ్యంలో మెహ్లీ మిస్త్రీ రాజీనామా చేయడం స్పష్టతకు దారితీసింది. ఇటీవల ఆయన మహారాష్ట్ర చారిటీ కమిషనర్ వద్ద క్యావీట్ దాఖలు చేసి, ఈ వ్యవహారంలో ఏ మార్పులు జరిగినా ముందుగా తన వాదనలు వినాలని కోరారు.

# ప్రపంచ సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం

మనగళం : కర్ణాటకలోని ముదేనేహళ్లిలో భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా ప్రపంచ సాంస్కృతిక విందులో (100 సంవత్సరాల 100 దేశాలు) పాల్గొనడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని ఏ.పీ.భాజపా చీఫ్ పీ.వీ.ఎన్.మాధవ్ పేర్కొన్నారు. ఆరోగ్యం, విద్యతోపాటు బాబా యొక్క దైవత్వాన్ని ముందుకు తీసుకువెళుతున్న సద్గురు మధుసూదన్ సాయి ఆశీస్సులు ఉన్నాయన్నారు. ఆధ్యాత్మికత, ఆవశ్యకతపై ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు.



# వన్ స్టాప్ సెంటర్‌కు శంకుస్థాపన

మనగళం, నంద్యాల : నంద్యాల జిల్లాకు వన్ స్టాప్ సెంటర్ మంజూరైందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆవరణలో 60 లక్షల రూపాయలతో నిర్మించనున్న వన్ స్టాప్ సెంటర్ భవనానికి మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వన్ స్టాప్ సెంటర్ పథకం కింద దేశవ్యాప్తంగా మహిళల రక్షణ, సహాయం, పునరావాసం కోసం సెంటర్లను ఏర్పాటు చేస్తోందని, ప్రస్తుతం నంద్యాల జిల్లా కూడా ఆ జాబితాలో చేరడం గర్వకారణమని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నంద్యాల వన్ స్టాప్ సెంటర్ నిర్మాణానికి రూ. 60 లక్షల నిధులు కేటాయించగా, నిర్మాణ బాధ్యతను ఏపీ ఎంఎస్ఐడీసీ ఏజెన్సీకి అప్పగించామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా బాధిత మహిళలు, బాలికలకు ఆరోగ్య సేవలు, న్యాయ సలహాలు, చట్టపరమైన సహాయం, మానసిక కౌన్సిలింగ్, తాత్కాలిక వసతి వంటి ఐదు రకాల సమగ్ర సేవలను ఒకే చోట అందించనున్నట్లు వివరించారు. వన్ స్టాప్ సెంటర్ లక్ష్యం మహిళలపై జరిగే హింసా సంఘటనలలో బాధితులకు తక్షణ సహాయం అందించడం, వారికి మానసిక ధైర్యం,



చట్టపరమైన రక్షణ, మరియు అవసరమైన వైద్యసహాయం అందించడమేనని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాధిత మహిళల తరలింపు మరియు అత్యవసర సేవల నిమిత్తం ఉపయోగించే వాహనానికి మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ అధికారి లీలావతి, జిల్లా అధికారులు, మహిళా సంక్షేమ విభాగ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

మనగళం, నంద్యాల : రవాణా కమిషనర్ వారి ఆదేశాల మేరకు, నంద్యాల పట్టణ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులతో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి, ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి. శివారెడ్డి విద్యాసంస్థలకు చెందిన బస్సులు, వ్యాన్ల వంటి వాహనాలు నడపేటప్పుడు పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రమాదం సంభవించినప్పుడు విద్యార్థుల రక్షణ కోసం అనుసరించవలసిన చర్యలు, వాహనాల్లో తప్పనిసరిగా అమర్చవలసిన భద్రతా పరికరాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఉప జిల్లా విద్యా అధికారి శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యాసంస్థల యాజమాన్యం రవాణా శాఖ సూచనలను కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను అనుసరించి విద్యార్థులను పాఠశాలకు సురక్షితంగా తీసుకురావడం, తిరిగి వారి గమ్యస్థానాలకు భద్రంగా చేర్చడం విద్యాసంస్థల యాజమాన్యం పూర్తి బాధ్యత అని సూచించారు. సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారి జి. శ్రీకాంత్, సహాయ మోటార్



వాహన తనిఖీ అధికారి జి. సుబ్బయ్య అలాగే నంద్యాల పట్టణంలోని వివిధ విద్యాసంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆర్య వైశ్యులకు గుర్తింపు

మనగళం, నంద్యాల : కూటమి ప్రభుత్వంలో ఆర్య వైశ్యులకు విశేషమైన గుర్తింపు లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర అన్నారు. వాసవి మాత జన్మ స్థలమైన పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ పేరును "వాసవి పెనుగొండ" గా మార్పు చేయడంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లకు ఆర్యవైశ్యులు అభినందనలు తెలియజేశారు. పెనుగొండ ను వాసవి పెనుగొండ గా పేరు మార్పు చేస్తూ కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు. దీనికోసం గతం నుంచి ఆర్య వైశ్యులు కృషి చేశారన్నారు. ఏపీ స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ పట్టుదల, చొరవ లతో నేటికి సఫలీకృతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్య వైశ్యులకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయించడం ఆర్య వైశ్యులందరికీ గౌరవప్రదమైన నిర్ణయం అన్నారు. ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని అధికారంలోకి రాగానే అమలు చేస్తూ శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం రోజున రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ప్రభుత్వ నిర్ణయంతో అమ్మవారి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. శ్రీ వాసవి మాత జన్మించిన పశ్చిమగోదావరి జిల్లాలో జన్మించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. పెనుగొండ గా పేరు మార్పు చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. దీనికోసం కృషి



చేసిన నాయకులు అందరికీ ధన్యవాదాలు. వాసవి మాతకు కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించే మంచి సంప్రదాయాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. దీక్షతో ప్రాణత్యాగం చేసిన అమర జీవి 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించి ఈ స్మృతి వనం ఏర్పాటులో ఆర్య వైశ్యులందరినీ ప్రభుత్వం భాగస్వామ్యం చేస్తుందని కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర తెలియజేశారు.

# కార్తీక పౌర్ణమి ప్రత్యేక ఏర్పాట్ల ను పరామర్శించిన శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్



మనగళం శ్రీశైలం : కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం కోసం వేకువజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు శ్రీశైలం తరలివచ్చారు విచ్చేసి ఉన్న ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు మరియు పక్క




రాష్ట్రాల నుండి విచ్చేసిన భక్తులు కంపార్ట్మెంట్లలో వారికి తగిన సదుపాయాల ఏర్పాట్లపై ఆలయ చైర్మన్ రామానాయుడు గారు పరామర్శించడం జరిగినది ఆలయ సిబ్బందిని వారి విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారా లేదని ఇన్స్పెక్షన్ చేయడం జరిగినది.

# నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన.. మళ్లీ తెరపైకి బ్యాంకుల ప్రైవేటీకరణ..



న్యూఢిల్లీ, నవంబర్ 5 మనగళం,: దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ అంశం మరోసారి చర్చకు వచ్చింది. పీఎస్‌యూ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాను విక్రయించి పెట్టుబడులను ఉపసంహరించుకునే ఆలోచనలో కేంద్రం ఉందన్న వార్తలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకుల ప్రైవేటీకరణపై విభిన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణతో జాతీయ ప్రయోజనాలకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆమె స్పష్టం చేశారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బ్యాంకింగ్ వ్యవస్థలో పలు సంస్కరణలు చేపట్టింది. బ్యాంకుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం, పారదర్శకత పెంపొందించడం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా తీసుకున్న చర్యల్లో విలీనాలు, పెట్టుబడుల ఉపసంహరణ వంటి నిర్ణయాలు ఉన్నాయి. చిన్న బ్యాంకులను పెద్దవాటిలో విలీనం చేయడం ద్వారా బ్యాంకుల సంఖ్య తగ్గినా, స్థిరత్వం పెరిగిందని ఆర్థిక వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు మరోసారి ప్రైవేటీకరణ అంశం తెరపైకి రావడంతో ఈ వ్యవహారంపై నిర్మలా సీతారామన్ నేరుగా స్పందించారు. ఢిల్లీలోని యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ు "బ్యాంకుల జాతీయాకరణ వల్ల కొన్ని ప్రభుత్వ పథకాలకు సహకారం అందించినా, బ్యాంకులు ప్రొఫెషనల్‌గా ముందుకు సాగలేకపోయాయి. జాతీయాకరణ జరిగిన 50 ఏళ్ల తర్వాత కూడా మనం అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయాం. ప్రైవేటీకరణ వల్ల బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందవన్న భావన పూర్తిగా తప్పు" అని అన్నారు. ఆర్థిక మంత్రి మరింతగా మాట్లాడుతూ ు "ప్రభుత్వ రంగ బ్యాంకులను గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేశారు. 2012%-%13లో బ్యాంకుల ఆర్థిక పరిస్థితి క్షీణించగా, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలను సరిచేయడానికి దాదాపు ఆరు సంవత్సరాలు పట్టింది. ఇప్పుడు భారతీయ బ్యాంకులు ఆస్తుల నాణ్యత, రుణ-డిపాజిట్ల వృద్ధి, నికర వడ్డీ మార్జిన్ వంటి అంశాల్లో చాలా బలంగా నిలుస్తున్నాయి" అని తెలిపారు. బ్యాంకులకు స్వతంత్రత ఇస్తే, అవి ప్రొఫెషనల్‌గా నిర్ణయాలు తీసుకుని జాతీయ ప్రయోజనాలతో పాటు తమ వ్యాపార ప్రయోజనాలను కూడా సాధించగలవని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో కేంద్రం మరోసారి బ్యాంకుల ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు, విలీనాల ద్వారానే బ్యాంకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలనే వాదన కూడా వినిపిస్తోంది. మొత్తంగా, ప్రభుత్వ రంగ బ్యాంకుల భవిష్యత్తు దిశలో కేంద్రం తీసుకునే నిర్ణయం ఆర్థిక రంగానికే కాకుండా ప్రజా ప్రయోజనాలకు కూడా కీలకమవనుంది.

# ఎస్‌బీఐ కస్టమర్లకు గుడ్‌న్యూస్

న్యూఢిల్లీ, నవంబర్ 5, మనగళం,: దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన వినియోగదారులకు పెద్ద శు భవార్త అందించింది. ఇకపై కేవైసీ ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల్లో ఒకే విధమైన కేవైసీ విధానం అమలు చేయబోతున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని సేవలకు ఒకే విండో కేవైసీ అందుబాటులోకి రానుందని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. ఈ ప్రణాళికను రూపొందించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, 'కేవైసీ యాజ్ ఏ సర్వీస్' పద్ధతిలో వినియోగదారులకు సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. ఎస్‌బీఐ ఈ ఆర్థిక సంవత్సరం 2025%-%26 ముగింపు నాటికి అన్ని ఉత్పత్తులు, సేవలకూ ఒకే కేవైసీ విధానాన్ని ప్రవేశపెట్టే దిశగా చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో కేంద్రీకృత కేవైసీ పోర్టల్‌ను ఏర్పరచనుంది. దీని ద్వారా వినియోగదారులు ఒక్కసారి కేవైసీ పూర్తి చేస్తే చాలు, మళ్లీ మళ్లీ ధృవీకరణ అవసరం లేకుండా బ్యాంక్‌లోని అన్ని సేవలను సులభంగా పొందవచ్చు. ప్రస్తుతం ప్రతి కొత్త సేవ, లోన్ లేదా పెట్టుబడికి విడిగా కేవైసీ చేయాల్సి రావడం వల్ల కస్టమర్లకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని బ్యాంక్ గుర్తించింది. ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి మాట్లాడుతూ, "ప్రస్తుతం మా బ్యాంకులో 15 విధాలుగా కేవైసీ ప్రక్రియలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు, ముఖ్యంగా జనధన్ ఖాతాదారులు, ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అన్ని విధానాలను ఒకే క్రమంలోకి తెచ్చేలా అంతర్గత మార్పులు చేపడుతున్నాం" అని తెలిపారు. ఈ కేవైసీ సంస్కరణలు బ్యాంక్ చేపట్టిన ఎనిమిది ప్రధాన మార్పుల్లో ఒకటైన "ప్రాజెక్ట్ సరళ్" లో భాగమని చెప్పారు. కేవైసీ సరళీకరణ కోసం ప్రత్యేకంగా 50 మంది నిపుణులతో కూడిన బృందం ఏర్పాటుచేసినట్లు ఛైర్మన్ వెల్లడించారు. రెండు నెలల్లో పరిష్కార మార్గం కనుగొనగలమనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సరళ్ ప్రాజెక్టు కింద ఇప్పటికే ఇ%-%కేవైసీ ప్రక్రియను సరళీకరించే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

# మరింతగా తగ్గిన బంగారం, వెండి ధరలు

న్యూఢిల్లీ, నవంబర్ 5 , మనగళం: డాలర్ కరెన్సీ బలపడటంతో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్ కోతపై ఆశలు సన్నగిల్లుతుండటం కూడా పసిడి ధరలను మరింత తగ్గేలా చేస్తోంది. మరి ఈ నేపథ్యంలో దేశంలో వివిధ నగరాల్లో బంగారం, వెండి రేట్స్ ఎలా ఉన్నాయంటే..డాలర్ బలపడుతున్న నేపథ్యంలో బంగారం ధరలు దిగొస్తున్నాయి. ఫెడ్ రేట్‌లో కోతపై కూడా ఆశలు సన్నగిల్లుతుండటంతో బంగారం రేటు నానాటికీ పడిపోతోంది. అంతర్జాతీయ ట్రెండ్స్‌ను ప్రతిఫలిస్తూ భారత్‌లో కూడా పసిడి ధరలు దిద్దుబాటుకు లోనవుతున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి (బుధవారం) ఉదయం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర రూ. 1,22,540గా ఉంది. నిన్నటితో పోలిస్తే సుమారు రూ.800 మేర ధరలో కోత పడింది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,12,450 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల్లో కూడా భారీగా కోత పడింది. కిలో వెండి ధర రూ.3200 మేర తగ్గి రూ.1,50,900కు చేరుకుందిఅంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర 3,969 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలర్ సూచీ 0.12 శాతం మేర పెరిగి 99.99కు చేరుకుంది. గత మూడు నెలల్లో ఇదే గరిష్ఠం. దీంతో, పసిడి, వెండి ధరలు దిగొస్తున్నాయి. ఈ వారమంతా బంగారం ధరల్లో దిద్దుబాట్లు తప్పవనేది మార్కెట్ వర్గాల అంచనా.



# శ్రీశైలంలో కార్తీకపౌర్ణమిని దృష్టిలో ఉంచుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.....

- జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలన...
- పోలీస్ శాఖ హెచ్చరికలు, సూచనలు భక్తులు తప్పనిసరిగా పాటించాలి.
- కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు





మనగళం శ్రీశైలం : నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మరియు జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారిని దర్శనం నిమిత్తం వివిధ ప్రాంతాలలోని భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ %ఖూా%. గారి ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ %చీ% .యుగంధర్ బాబు గారు శ్రీశైలం నందు పర్యటించి కార్తీక పౌర్ణమి సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు మాట్లాడుతూ శ్రీశైలంలో జరుగు జ్వాలాతోరణం కార్యక్రమం భద్రత ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని,అంతేకాక భక్తులు వెళ్ళే క్యూ లైన్ లు,పార్కింగ్ ప్రదేశాలు,దేవాలయ పరిసరప్రాంతాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించడం మరియు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ముఖ్యమైన కూడళ్ళలో సిబ్బందిని ఏర్పాటు చెయ్యడంతోపాటు సూచికలు (సైన్ బోర్డ్స్ ) ఏర్పాటు చెయ్యడం జరిగింది. పాతాలగంగా మెట్ల మార్గం తదితర ప్రదేశాలను తెల్పిన ప్రాంతాలను స్వయంగా సందర్శించి భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే ఆదేశాలలో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు పరిశీలించి సంబందిత అదికారులకు కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. భక్తులు పోలీసువారి హెచ్చరికలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని ఇవి వారి రక్షణ, భద్రత కొరకే అని గ్రహించాలన్నారు. భక్తులు వారితోపాటు వారి పిల్లలను పుణ్యస్నానాలు ఆచరించడానికి తీసుకుని వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ, ఆనందంగా, ఆహ్లాదకరంగా పుణ్య స్నానాలు ఆచరించి సురక్షితంగా మీ గమ్యస్థానాలను చేరుకోవాలని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ గారితో పాటు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ గారు సంబంధిత ఇన్స్పెక్టర్ ప్రసాదరావు గారు పాల్గొన్నారు.

# జ్వాలాతోరణం కార్యక్రమానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు...

– స్వయంగా హాజరై భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ %ఖూా% గారు.





మనగళం శ్రీశైలం : కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో గంగాధర మండపం వద్ద జరగనున్న జ్వాలాతోరణం కార్యక్రమానికి స్వయంగా హాజరై భక్తుల భద్రత, బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ సునీల్ షోరాణ్ %ఖూా% గారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు గుడి పరిసర ప్రాంతాలు, గంగాధర మండపం, క్యూలైన్లు, నంది మండపం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ జ్వాలాతోరణం కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించాలని ముఖ్యమైన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. భక్తులు పోలీసు వారి హెచ్చరికలను సూచనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలు చేరాలని జిల్లా ఎస్పీ గారు ఆకాంక్షించారు.

# కార్తీకమాసోత్సవాలు



మనగళం శ్రీశైలం : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఈ రోజు (05.11.2025) భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు.

అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలాచరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు.



దర్శనం ఏర్పాట్లు : కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.



దర్శనం ఏర్పాట్లు : వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువజామున గం. 4.30ల నుంచి సాయంత్రం గం. 4.00ల వరకు దర్శనాలను కొనసాగించడం జరుగుతోంది. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 10.30ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని,ఆది,సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది.

సిబ్బందికి ప్రత్యేక విధులు : భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి.దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

క్యూలైన్లలో అల్పాహారం : కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు అల్పాహారం మరియు మంచినీరు, బిస్కెట్లు అందజేయబడుతున్నాయి. అలాగే ఈ ఉదయం నుంచే భక్తులకు వేడిపాలను కూడా అందజేయడం జరిగింది.

కార్తీకదీపోత్సవం : భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది.

అన్నప్రసాద వితరణ : భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం. 6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

లడ్డు ప్రసాదాలు : కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేయబడుతున్నాయి.

## జ్వాలాతోరణానికి నూలు ఒత్తుల సమర్పణ



మనగళం శ్రీశైలం : కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని ఈ రోజు (05.11.2025) సాయంకాలం గంగాధర మండపం వద్ద జ్వాలా తోరణోత్సవం నిర్వహించ బడుతుంది. కాగా జ్వాలాతోరణోత్సవానికి వినియోగించే ఈ నూలుఒత్తులను బాపట్ల జిల్లా వేటపాలెం మండలం, ఆమోదగిరిపట్నానికి చెందిన వసుంధరరావు, చింతా రామకృష్ణారావు మరియు వారి కుటుంబసభ్యులు ఈ ఉదయం సమర్పించారు. సంప్రదాయబద్ధంగా మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి ప్రదక్షిణపూర్వకంగా వీరు ఈ నూలు ఒత్తులను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారి కె. వెంకటేశ్వరరావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# జ్వాలాతోరణం







మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 05.11.2025) కార్తీకపౌర్ణమి సందర్భంగా ఈ సాయంత్రం ఆలయం ముందుగల గంగాధర మండపం వద్ద జ్వాలా తోరణోత్సవం జరిపించ బడుతోంది. గంగా ధరమండపం వద్ద జ్వాలా తోరణోత్సవానికి ఆయా ఏర్పాట్లు చేయబడ్డాయి. పురాణపరంగా త్రిపురాసురులను సంహరించిన తరువాత పరమేశుని దృష్టి దోషపరిహారం కోసం, ఇంకా విజయుడైన అతని గౌరవార్థం పార్వతీదేవి మొదటగా ఈ జ్వాలాతోరణోత్సవాన్ని జరిపించిందనీ, అప్పటి నుండి ఇది ఆచారమైందని చెప్పబడుతోంది. అందుకే ఆలయంలో ఈ జ్వాలా తోరణోత్సవాన్ని జరపడం సంప్రదాయమైంది.ఈ జ్వాలాతోరణ దర్శనం విశేష ఫలదాయకమని చెప్పబడుతోంది.

# పరమశివుడికి పల్లకి సేవ





మనగళం శ్రీశైలం : కార్తీకపౌర్ణమి సందర్భంగా ఈ రోజు ( 05.10.2025) శ్రీ స్వామిఅమ్మ వార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కి ఊయలసేవ

మనగళం శ్రీశైలం : కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ రోజు ( 05.11.2025) శ్రీ స్వామి అమ్మ వార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించ బడుతోంది. కాగా లక్ష కుంకు మార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించ బడుతుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించ బడుతుంది. చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది



# యువత ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల : యువతలోని ప్రతిభను వెలికితీయడానికి యువజనోత్సవాలు ఒక సువర్ణావకాశమని, యువత తాము నైపుణ్యం కలిగిన రంగాల్లో ప్రతిభను ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాల ఆడిటోరియంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా యువజనోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ జి. రాజకుమారి, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, సెట్కూరు సీఈఓ డా. కె. వేణుగోపాల్, కళాశాల చైర్మన్ జి. రామకృష్ణారెడ్డి, డైరెక్టర్ ప్రగతి, టిడిపి నాయకుడు ఎన్.ఎం.డి. ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని యువతలోని సృజనాత్మకత, ప్రతిభ, నాయకత్వ లక్షణాలను వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం యువజనోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని తెలిపారు. వ్యాసరచన, వాక్చాతుర్యం, పెయింటింగ్, నృత్యం, గానం, జానపద కళలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. యువతకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని, ఇదే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశమని అన్నారు. విద్యార్థి దశలో ఎదురయ్యే గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించడం ద్వారా జీవితంలో విజయపథంలో ముందుకు సాగవచ్చన్నారు. జిల్లాలో ఎక్కువ మంది వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచే ఉన్నందున, విద్యార్థులు తమ నైపుణ్యాలను సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం నుండి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పమని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ, వారిలో నేర్చుకునే తపనను పెంపొందించాలన్నారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. యువత





సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూ ఆధునికతను అంగీకరించాలన్నారు. మహిళా క్రికెట్ జట్టు ఇటీవల వరల్డ్ కప్ గెలిచి దేశ గౌరవాన్ని నిలబెట్టిందని, యువత వారిని ఆదర్శంగా తీసుకొని తమ తమ రంగాల్లో ప్రతిభ చూపాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

**– ప్రభుత్వాసుపత్రి, మెడికల్ కాలేజీ సమస్యలు పరిష్కరిస్తాం – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ లలో ఉన్న సమస్యలు తీరుస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. వైద్యులు సమన్వయంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. బుధవారం సాయంత్రం మెడికల్ కాలేజ్ సమావేశ మందిరంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ అన్ని వైద్య విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. అన్ని వైద్య విభాగాలలో ఉన్న సమస్యలను, వసతులు, పరికరాల లభ్యత తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది నియామకాలు, వసతులు ఏర్పాటు చేయటానికి అన్ని చర్యలు తీసుకుంటామని, పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ సహకారంతో సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఆరోగ్య శాఖ మంత్రి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తో చర్చించి సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. క్యాన్సర్ ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లను ఇంకా పూర్తి చేయకపోవడాన్ని కాంట్రాక్టర్ ను ప్రశ్నించి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిధిలో ఉన్న పనులను పెండింగ్ లో ఉంచకూడదని కలెక్టర్ ఆదేశించారు. సిఎస్ ఆర్ కింద కూడా వీలైనన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్య సేవ చేస్తున్న విధానం, వారి సిబ్బంది విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద కేసులను పెంచాలని కలెక్టర్ డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలో అనస్తీసియా విభాగానికి డాక్టర్ల కొరత ఉన్నదన్న విషయం కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అవసరమైతే స్థానికంగా ఉండే అనస్థీషియా డాక్టర్లను ఉపయోగించుకునేందుకు వీలవుతుందేమో అని ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. 24 గంటలు ఒక రేడియాలజిస్ట్ డ్యూటీలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గైనకాలజీ విభాగంలో కోతుల సమస్య ఉన్నదని తెలుపగా, అందుకోసం మెష్ ఏర్పాటు చేసే చర్యలు వెంటనే తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అన్ని విభాగాల వైద్యాధికారులు పరస్పరం సమిష్టిగా సహకరించుకొని, ప్రజలకు






మంచి వైద్య సేవలు అందించాలని డాక్టర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు . సమావేశంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ చిట్టి నరసమ్మ, జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు ,కంటి ఆసుపత్రి సూపరిండెంట్ వెంకటేశ్వర రెడ్డి, మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ లు సాయి సుధీర్, డాక్టర్ హరి చరణ్, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం , అన్ని శాఖల హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ లు ప్రొఫెసర్లు, ఏపీ మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్ లు , డాక్టర్లు పాల్గొన్నారు.

# అలంపూర్ జోగులాంబను దర్శించుకున్న ఎంపీ నాగరాజు దంపతులు

మనగళం, ప్రత్యేక ప్రతినిధి : కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు దంపతులు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరులోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఎంపీ దంపతులకు అర్చకులు వేదాశీర్వచనం చేసి, స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు.



# కోహ్లీ బర్త్‌డే స్పెషల్ - ఫిట్‌నెస్ కారణం



ముంబై, నవంబర్ 5 ,మనగళం,: టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్, పరుగుల రారాజు విరాట్ కోహ్లీ పుట్టిన రోజు నేడు. అండర్%-%19 ప్రపంచ కప్‌లో హీరోగా జట్టులోకి అడుగుపెట్టి, విలువైన ఆటగాడిగా, సమర్థుడైన నాయకుడిగా భారత జట్టుపై తన ముద్ర వేసిన విరాట్ కోహ్లీ ఈరోజు 37వ వసంతంలోకి ప్రవేశించాడు. ఈ సందర్భంగా కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు, సహచర ఆటగాళ్లు, సీనియర్ క్రికెటర్లు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. క్రికెట్‌లో తన ప్రతిభతో పాటు ఫిట్‌నెస్‌లోనూ విరాట్ ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాడు. కోహ్లీ ఫిట్‌నెస్ అంటే ఎంత ప్రాధాన్యత ఇస్తాడో, అతని క్రమశిక్షణే అతడిని పరుగుల యంత్రంగా నిలబెట్టిందని చెప్పాలి.ఫిట్‌నెస్ విషయంలో కోహ్లీ అత్యంత క్రమశిక్షణ గల ఆటగాడు. ఉదయం లేవగానే కార్డియో వ్యాయామాలు, ప్రాక్టీస్ సెషన్లు చేస్తాడు. శరీరాన్ని దృఢంగా, చురుకుగా ఉంచేందుకు ఎప్పుడూ కష్టపడతాడు. ఆహారం విషయంలో కూడా విరాట్ చాలా జాగ్రత్తగా ఉంటాడు. ఆయిల్ ఫుడ్, జంక్ ఫుడ్, చల్లని పానీయాలు పూర్తిగా మానేశాడు. ప్రోటీన్, పచ్చి కూరగాయలు, పండ్లు, నీరు ఎక్కువగా తీసుకోవడం అతని నిత్యకృత్యం. నిద్రపోవడానికీ తగిన ప్రాధాన్యత ఇస్తాడు ు రోజూ కనీసం ఎనిమిది గంటలు ప్రశాంతంగా నిద్రపోతాడు. తగిన విశ్రాంతి లేకపోతే శరీరం, మనసు రెండూ బలహీనమవుతాయని కోహ్లీ చెబుతాడు.అతని ఫిట్‌నెస్ రహస్యం గురించి భార్య, నటి అనుష్క శర్మ కూడా ఒకసారి చెప్పింది. "విరాట్ తాను తినే ప్రతి పదార్థాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తాడు. వ్యాయామానికి ఎప్పుడూ రాజీ పడడు. అతని క్రమశిక్షణే ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని అనుష్క పేర్కొంది. ఫిట్‌నెస్, క్రమశిక్షణ, అంకితభావం ు ఈ మూడు విరాట్ విజయ రహస్యాలు అని అభిమానులు గర్వంగా చెబుతున్నారు.

# రవూఫ్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం



ముంబై, నవంబర్ 5, మనగళం,:ఆసియా కప్‌లో ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంది. పాకిస్తాన్ వేగవంతమైన బౌలర్ హారిస్ రవూఫ్, టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిబంధనలు ఉల్లంఘించినట్లు ఐసీసీ తేల్చింది. దీంతో హారిస్ రవూఫ్‌పై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించింది. ఆసియా కప్‌లో ఒక మ్యాచ్ సందర్భంగా హారిస్ రవూఫ్ చేతులతో ఆరు ఫైటర్ జెట్‌లు కూల్చినట్లుగా సంజ్ఞలు చేసిన ఘటన గుర్తు ఉంది. దీనిపై ఐసీసీ స్పందించి, అతడి రెండు మ్యాచ్‌ల ఫీజుల్లో 30 శాతం కోత విధించింది. అంతేకాకుండా, నాలుగు డీమెరిట్ పాయింట్లు కూడా అతడి ఖాతాలో చేరాయి. 24 నెలల వ్యవధిలో నాలుగు పాయింట్లు చేరితే ఆటగాడు ఆటోమేటిక్‌గా రెండు మ్యాచ్‌లకు నిషేధం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రవూఫ్ దక్షిణాఫ్రికాతో జరగబోయే తొలి రెండు వన్డేల్లో పాల్గొనడం లేదు. ఇక టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌పై కూడా ఐసీసీ చర్యలు తీసుకుంది. సెప్టెంబరు 14న జరిగిన మ్యాచ్ అనంతరం ఆయన విజయం పహల్గాం బాధితుల కుటుంబాలకు, భారత సైన్యానికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది ఐసీసీ ప్రవర్తన నియమావళి ప్రకారం రాజకీయ ప్రకటనగా పరిగణించి, అతడి మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించారు. ఆసియా కప్ ఫైనల్‌లో హారిస్ రవూఫ్ వికెట్ తీసిన తర్వాత విమాన సంజ్ఞ చేసిన బుమ్రాపై కూడా ఐసీసీ జరిమానా విధించింది. అదే విధంగా, భారత్‌తో మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించిన అనంతరం 'గన్ ఫైర్' సంబరాలు చేసిన పాకిస్తాన్ ఆటగాడు ఫర్హాన్‌పై కూడా చర్యలు తీసుకున్నట్లు ఐసీసీ వెల్లడించింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310